## 'మేడే' ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

హిమాయత్ నగర్, ఏప్రిల్ 30: కార్మికుల హక్కుల దినోత్సవంగా పాటిస్తూ నేడు (గురు వారం) మేడే ఉత్సవాలను గ్రామాలు, పట్ట ణాలు, కంపెనీల్లో ఘనంగా నిర్వహించాలని కార్మిక హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురుగు ప్రభాకర్, తెలంగాణ భవన నిర్మాణ చైతన్య కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.చంద్రశేఖర్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. బుధవారం హైదర్‌గూడ లోని ఎన్ఎస్ఎస్‌లో మేడేకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తుల కోసం ఆ చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగ సమస్య పెరుగుతుందన్నారు. కార్మికులు సంఘటితమై హక్కు ల సాధన కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో నేతలు ఎస్.రవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

# 'పది'లో సర్కార్ విద్యార్థులు సత్తా

### 97 శాతం సాధించిన రాజ్‌భవన్ హైస్కూల్

ఖైరతాబాద్, ఏప్రిల్ 30 : సర్కారు బడుల్లో పదో తరగతి విద్యార్థులు సత్తాచాటారు. అత్యధిక మార్కులు సాధించి ప్రైవేట్, కార్పొరేట్‌కు దీటుగా నిలిచారు. బుధవారం పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. ఖైరతాబాద్ జోన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. జోన్ పరిధిలోని 27 పాఠశాలల్లో 1,289 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 1,110 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.



హాసిని, అనిల్, ప్రభాస్ రాజ్

- పంజాగుట్ట, యూసుఫ్‌గూడ పాఠశాలలు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, రాజ్‌భవన్ హైస్కూల్ 97 శాతం, ఎల్లారెడ్డిగూడ (ఉర్దూ) హైస్కూల్ 96.43, ఎన్‌బీటీ నగర్ పాఠశాల 95.38, షేక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 93.75, ఖైరతాబాద్ ప్రభుత్వ పాఠశాల 93.22, అమీర్‌పేట ప్రభుత్వ పాఠశాల 93.02, అమీర్‌పేట ప్రభుత్వ పాఠశాల (జవహర్‌నగర్) 92.98, చౌరహాజిన్సీ ప్రభుత్వ పాఠశాల 91.67, బంజారాహిల్స్‌లోని ప్రభుత్వ పాఠశాల 90.91 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**• రికార్డు సాధించిన రాజ్‌భవన్ హైస్కూల్**

రాష్ట్రంలోనే ఓ మోడల్ స్కూల్ ఉన్న రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రికార్డుల స్థాయిలో ఉత్తీర్ణత సాధించారు. 114 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 11 మంది ఉత్తమ మార్కులు సాధించారు. గతేడాది 95 శాతం ఉండగా, ఈ ఏడాది 97 శాతం ఉత్తీర్ణత పొందారు. వీరిలో హాసిని (574), అనిల్ (566), ప్రభాస్ రాజ్ (563), నందిని (562), జ్ఞాన ప్రసూన (560) మార్కులువచ్చాయి. ఏడుగురు విద్యార్థులు 550కి పైగా, 21 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాదించారు.

**• జిల్లాస్థాయిలోనే టాప్...**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పి.కార్తీక్(584) మార్కులు సాధించి రంగారెడ్డి జిల్లాలోనే టాప్‌గా నిలిచాడు.

**• పదో తరగతి పరీక్షలో 70% ఉత్తీర్ణత**



పాపి శెట్టి కార్తీక్ (584 ) | వసంత ( 513 ) | ఎన్ కార్తికేయ (553) | మానస, (551 )

బండ్లగూడ/ మైలార్‌దేవ్‌పల్లి: పదవ తరగతి పరీక్షలో రాజేంద్రనగర్ మండలం విద్యార్థులు 70% ఉత్తీర్ణతను సాధించారు.తెలుగు మీడియంలో 217 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 106 మంది విద్యార్థులు పాసయ్యారు. ఇంగ్లిష్ మీడియం లో 649 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 478 మంది విద్యార్థులు ఉతీర్ణలు అయ్యారు. ఉర్దూ మీడియంలో 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 25 మంది విద్యార్థులు పాస్ అయినట్లు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తెలిపారు.రాజేంద్రనగర్ మండలం పరిధిలో పదవ తరగతి పరీక్షలో 70% ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రాజేంద్రనగర్ మండలం పరిధిలోని గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పాపిశెట్టి కార్తీక్ అనే విద్యార్థి 584 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం దక్కించుకున్నాడు. రాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాల కు చెందిన కార్తికేయ 553 మార్కులు , పద్మశాలి పురం ప్రభుత్వ పాఠశాలకు చెందిన మానస 551 మార్కు లు, అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన వసంత 513 మార్కులు సాధించారు.

**• సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు**



ఎన్‌బీటీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల ఆనందం


బంజారాహిల్స్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బంజారాహిల్స్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారు.

- బంజారా హిల్స్ రోడ్డు నంబర్ 12 లోని ఎన్‌బీటి నగర్ ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 89 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ,వారిలో 83 మంది ఉత్తీర్ణులయ్యారు. తెలుగు మీడియంలో 24 మంది పరీక్ష రాయగా 21 మంది పాసయ్యారని ఉపాధ్యాయులు తెలిపారు. స్కూల్ టాపర్ గా నవీన్ 532 మార్కులు, ఎస్.కీర్తన 523 మార్కులు సాధించారు.
- బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 7లోని గతి ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 77 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గుగులోతు బిందు 549 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచిందని ఉపాధ్యాయులు తెలిపారు.
- ఇంగ్లిష్ మీడియంలో 66 మంది పరీక్ష రాయగా 57 మంది, ఉర్దూ మీడియంలో 11 మందికి 11మంది పాస్ అయ్యారని ఉపాధ్యాయులు తెలిపారు.

**• టెన్త్ ఫలితాల్లో మణికొండ హైస్కూల్ ప్రభంజనం**





మణికొండ : పదవ తరగతి ఫలితాల్లో మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మరోసారి గండిపేట మండలంలో ఈ పాఠశాల ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. మండలంలోని అత్యధిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిగా రేష్మా 544/600 సాధించి స్కూల్ మొదటి స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో స్వాతి 539, తృతీయ స్థానంలో సాయి ప్రియా 535 మార్కులు సాధించారు. మొత్తం 8 మంది విద్యార్థులు 500గా మార్కులు సాధించారు. 490 ఆపైన 15 మంది విద్యార్థులు మార్కులు, ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు బుధవారం పాఠశాలలో మాజీ ఫ్లోర్ లీడర్ కె రామకృష్ణారెడ్డి నార్సింగి వ్యవసాయ కమిటీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుమార్ తదితరులు కలిసి విద్యార్థులకు స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు.



ఎస్‌నందిని, (566) యూసుఫ్ గూడా ప్రభుత్వ పాఠశాల టాపర్ | సి.దేవార్ష, (54) ప్రభుత్వ నాట్కో పాఠశాల, బోర బండ | అమిత్, (526) శ్రీరాం నగర్ ప్రభుత్వ పాఠశాల

**• పదిలో వికసించిన ప్రభుత్వ విద్యాకుసుమాలు**



హిమాయత్ నగర్: హిమాయత్ నగర్ జోన్ పరిధిలోని 13 ప్రభుత్వ స్కూల్స్ ఉండగా మూడు స్కూల్స్‌లో వంద శాతం ఫలితాలు వచ్చాయి. ఈ ఏడాది 528 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 473 విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారు. హైదర్‌గూడలోని ప్రభు త్వ సెయింట్ పీటర్స్ ఉన్నత స్కూల్ కు చెందిన హర్షిన్ , 553, యత్రింద,520 మార్కులు సాధించినట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుమన్ తెలిపారు.

**జిల్లాలో 100% ఉత్తీర్ణత సాధించిన కేజీబీవీ**



ఎస్ హిమ బిందు (556)

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో 100కు 100% పాసై ప్రభంజనం సృష్టించారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులు సత్తా చాటారు. 38 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్ష రాయగా 38 మంది విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తరత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు. మొత్తం కేజీబీవీ పాఠశాలలో ఎస్ హిమబిందు 556 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో ఉన్నట్లు ఆమె తెలిపారు.

**• శంషాబాద్ మండల పరిధిలో 134 మంది విద్యార్థులు ఫెయిల్**


శంషాబాద్ రూరల్: పది పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తచాటి 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయిన్నట్లు ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 795 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను 661 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 134 మంది ఫెయిల్ అయినట్లు వివరించారు.

- పాలమాకుల గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచినట్లు తెలిపారు. మండల టాపర్‌గా మండలంలోని పెద్దషాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పూజ 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించినట్లు తెలిపారు.



పూజ మండల టాపర్ | ధనూష్ (ద్వితీయస్థానం) | శ్రీవల్లి తృతీయస్థానం

- తెలంగాణ మోడల్ పాఠశాలకు చెందిన ధనూష్ 600 మార్కులకు గాను 552 మార్కులు సాధించి ద్వితీయస్థానంలో రాక, తృతీయ స్థానంలో 600 మార్కులకు గాను శ్రీవల్లి 533 మార్కులు సాధించినట్లు వివరించారు.





బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 7లోని గతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆనందం






## పనులను త్వరగా పూర్తి చేయాలి

### అధికారులను ఆదేశించిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్

బండ్లగూడ, ఏప్రిల్ 30: జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో బుధవారం ఉదయం పర్యటించారు.ఆరాంఘర్ నుంచి జూపార్క్ వరకు చేపట్టిన ఫ్లై ఓవర్ శాస్త్రిపురం ఆర్వోబీ పనులను ఆయన పరిశీలించారు.ఆరాంఘర్ వద్ద కొనసాగుతున్న ర్యాంపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ అధికారులను ఆదేశించారు.అప్ ,డౌన్ ర్యాపుల నిర్మాణానికి కావల్సిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా శాస్త్రిపురం ఆర్వోబీ పనులతో పాటు రైల్వే పోర్షన్ పనులను రైల్వే సీఈ సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. మీరాలం ట్యాంకు వద్ద చెత్త డంపింగ్ పనులను పరిశీలించారు. ఆయన వెంట జోనల్ కమిషనర్ వెంకన్న, రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు తదితరులున్నారు.



మీరాలం ట్యాంకు వద్ద చెత్త రీసైక్లింగ్ పనులను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్

## కార్మికుల సంక్షేమానికి కృషి

దుండిగల్ : కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని శ్రమ శక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియాలోని ఎయిర్‌లైన్స్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మిక యూనియన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న మదన్ గౌడ్ బుధవారం యాజమాన్యంతో చర్చించి మెరుగైన వేతన ఒప్పందం కుదిర్చారు. జిల్లా లేబర్ కార్యాలయంలో కమిషనర్ శ్యాం సుందర్ జాజు సమక్షంలో అగ్రిమెంట్ పత్రాలను మదన్ గౌడ్, పరిశ్రమ యాజమాన్యం పరస్పరం మార్చుకున్నారు. దీంతో కార్మికులకు ప్రతినెలా ఇప్పుడున్న వేతనంతో పాటు అదనంగా రూ.10,600 దక్కనున్నది. ప్రతి సంవత్సరం రెండు జతల బూట్లు, యూనిఫాంలు, సంవత్సరానికి రూ.10 వేల చొప్పున గిఫ్ట్ రూపంలో మూడేండ్లకు రూ.30 వేలు చెల్లించబడుతుందనీ,హెల్త్ ఇన్సూరెన్స్ పరంగా ప్రతి ఉద్యోగికి రూ.2 లక్షల కవరేజ్‌తో పాటు దవాఖాన ఖర్చులు రూ.2 లక్షలు మించినపక్షంలో కంపెనీ భరించాల్సి ఉండేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో కంపెనీ సూపరింటెండెంట్ రవికుమార్,యూసఫ్ , కార్మిక యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సుభాష్ ,రామ్ బాబు, ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రమేష్, శ్రీనివాస్ , కోశాధికారి నరసింహారెడ్డి , కమిటీ సభ్యులు సత్యనారాయణ, వైకుంఠరావు, మధు పాల్గొన్నారు.

## గిర్దావర్ అన్వేష్‌పై బదిలీ వేటు

దుండిగల్, ఏప్రిల్ 30 : గండి మైసమ్మ– దుండిగల్ మండలం గిర్దావర్ (ఆర్ ఐ) అన్వేష్ పై బదిలీ వేటు పడింది. కొన్ని నెలలుగా ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న అన్వేష్‌పై పలు ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వ భూములను కాపాడటంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారని, భూ కబ్జాదారులతో మిలాకత్ అయ్యారనే ఆరోపణలు లేకపోలేదు.

## హుడా కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



హుడా కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మోండ్ర సంగీత


మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 30: ప్రజల ఇబ్బందులను గుర్తించి గుంతలమయమైన రోడ్ల స్థానంలో నూతన సీసీ రోడ్లు వేయిస్తున్నామని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీత గౌరీశంకర్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.కొమురయ్య, సులిగే వెంకటేష్, వెంకట్‌రెడ్డి, ముఖేష్ బిరాధర్, శశికాంత్‌శర్మ, విజయ్, స్వామి, రాహుల్ తదితరులున్నారు.

## బుద్వేల్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

బండ్లగూడ: ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ తాసిల్దార్ రాములు పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ మండల పరిధిలోని బుద్వేల్ రెవిన్యూ సర్వే మానసాహిల్స్‌లోని ప్రభుత్వ స్థలంలో కొందరు కబ్జా కోరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు తాసిల్దార్ రాములు స్పందించారు. ఆయన ఆదేశాలతో అక్రమ నిర్మాణాలను పూర్తిగా ఈ సందర్భంగా తాసిల్దార్ రాములు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమించాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు.



బుద్వేల్ మానసహిల్స్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది



## ప్రయాణికుడిపై దాడి ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు

బంజారాహిల్స్, ఏప్రిల్ 30: తన ఆటోలో ఎక్కిన ప్రయాణికుడి మీద అకారణంగా దాడికి పాల్పడిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..కర్ణాటకకు చెందిన ప్రఫుల్ కులకర్ణి మాదాపూర్‌లోని హాస్టల్‌లో నివాసం ఉంటూ ఘట్‌కేసర్‌లోని శ్రీనిధి యూనివర్సిటీ లో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా పనిచేస్తున్నాడు. విధులకు వెళ్ళే క్రమంలో మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వరకు ఆటోలో వచ్చాడు. ఆటో దిగిన తర్వాత రోజులాగే రూ.20 స్కాన్ చేశాడు.అయితే రూ .50 ఇవ్వాలంటూ ఆటో డ్రైవర్ డిమాండ్ చేశాడు.దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ప్రఫుల్ కులకర్ణి మీద ఆటో డ్రైవర్ దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ మేరకు బాధితుడు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎంఫార్మసీ పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఫార్మసీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) కోర్సుల సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

## ఫార్మ్ డీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మూడేళ్ల ఫార్మ్ డీ, ఆరేళ్ల ఫార్మ్ డీ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల అన్ని సంవత్సరాల ఇన్‌స్టాంట్ పరీక్ష ఫీజును మే 7వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను మే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.






## పరిశోధన ఫలితాలు సమాజానికి ఉపయోగపడాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ రాజిరెడ్డి

వ్యవసాయ యూనివర్సిటీ (హైదరాబాద్) 30: విశ్వవిద్యాలయాలు మేధోమథన కేంద్రాలుగా, సమాజ హితంకు పని చేయాలని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవ వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విశ్వవిద్యాలయాలు మేధోమథన కేంద్రాలుగా ఎదిగి తనదైన శైలిలో సమాజ హితం కోసం పని చేయాలని ఆయన సూచించారు.క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూనే, విశ్వవిద్యాలయాలు ఎదగాలని, అలాగే సమాజంలో అవసరం ఉండే ప్రతి అంశాలపై స్పందించే విధంగా విద్యాలయాలు ఉండాలని ఆయన సూచించారు. శోధన ఫలితాలు ఎప్పటికప్పుడు సమాజానికి అందేలా చూడాల్సిన బాధ్యత శాస్త్రవేతలదే అని చెప్పారు. సమాజంలో వేగంగా వస్తున్న పద్ధతులు, సాంకేతికతను జోడించి విశ్వవిద్యాలయాలు బోధన చేపట్టాలని తెలిపారు. ప్రతి ప్రొఫెసర్ కనీసం ఒక పరిశోధన ప్రాజె క్టు, నాణ్యమైన పరిశోధన జనరల్లో పత్రాలు ప్రచురించాలన్నారు.

నాణ్యమైన పరిశోధన, పరిశోధనా పత్రాలు, విద్యార్థులకు స్కిల్ పెంపొందింపు, నాణ్యమైన పరిశోధన ప్రాజెక్టులు వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సాధించాలని ఆయన పేర్కొన్నారు. హార్టికల్చర్ డీన్ డాక్టర్ చీనా నాయక్, డైరెక్టర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాసన్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఇన్‌చార్జ్ విజయ, రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డా.ప్రశాంత్, వీరాంజనేయులు , మోజుర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ పిడిగం సైదయ్య తదితరులు పాల్గొన్నారు.